# ఈశాన్యంలో అత్యల్పం.. ఉత్తరాదిన అత్యధికం



గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ

### లోక్‌సభలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు

- ఆర్టికల్ 330 ప్రకారం లోక్‌సభలో ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా ప్రాతిపదికపై సీట్లను కేటాయించారు.
- మొదట్లో ఈ రిజర్వేషన్లను 10 సంవత్సరాల వరకు (1960 వరకు) పొందుపరిచనప్పటికీ తర్వాత ప్రతి 10 సంవత్సరాలకు వాటిని పొడిగించడమైంది.
- 2009లో చేసిన 95వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఈ రిజర్వేషన్లను 2020 వరకు పొడిగించడం జరిగింది. 2019లో చేసిన 104వ రాజ్యాంగ సవరణ చట్టం ఆధారంగా లోక్‌సభలో ఎస్సీ, ఎస్టీల స్థానాలకు రిజర్వేషన్లను 25 జనవరి, 2030 వరకు పొడిగించారు.
- ఈ రిజర్వేషన్లు రాష్ట్ర శాసన సభలకు కూడా వర్తిస్తాయి.
- 2003లో 87వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఎస్సీ, ఎస్టీల లోక్‌సభ స్థానాలను 2001 జనాభా లెక్కల ప్రకారం పునర్ వ్యవస్థీకరించారు. దీంతో ఎస్సీ, ఎస్టీల లోక్‌సభ స్థానాలు పెరిగాయి. ప్రస్తుతం లోక్‌సభలో ఎస్సీలకు 84 స్థానాలు (గతంలో 79 స్థానాలు), ఎస్టీలకు 47 స్థానాలు (గతంలో 41 స్థానాలు) ఉన్నాయి.
- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు సంబంధించి 6 సార్లు రాజ్యాంగాన్ని సవరించారు.
  1) 8వ రాజ్యాంగ సవరణ – 1960
  2) 23వ రాజ్యాంగ సవరణ – 1969
  3) 45వ రాజ్యాంగ సవరణ –1980
  4) 62వ రాజ్యాంగ సవరణ – 1989
  5) 79వ రాజ్యాంగ సవరణ – 1999
  6) 95వ రాజ్యాంగ సవరణ – 2009
- లోక్‌సభలో సీట్ల సంఖ్య ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది.

### అత్యధిక లోక్‌సభ స్థానాలున్న రాష్ట్రాలు

- ఉత్తర ప్రదేశ్ – 80
- మహారాష్ట్ర – 48
- పశ్చిమ బెంగాల్ – 42
- బీహార్ – 40
- తమిళనాడు – 39
- మధ్యప్రదేశ్ – 29
- కర్ణాటక – 28
- గుజరాత్ – 26
- ఆంధ్రప్రదేశ్ – 25
- రాజస్థాన్ – 25
- ఒడిశా – 21
- కేరళ – 20
- తెలంగాణ – 17

### అత్యల్ప లోక్‌సభ స్థానాలున్న రాష్ట్రాలు

- మిజోరం – 1
- నాగాలాండ్ – 1
- సిక్కిం – 1
- అరుణాచల్ ప్రదేశ్ –2
- గోవా – 2
- మణిపూర్ – 2
- మేఘాలయ – 2
- త్రిపుర – 2

### పార్లమెంట్ సభ్యుల అర్హతలు

- భారతీయ పౌరుడై ఉండాలి.
- మూడో షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా ఎన్నికల కమిషన్ సూచించిన అధారిటీ ముందు ప్రమాణం చేయాలి.
- దివాళా తీసి ఉండరాదు, నేరారోపణ రుజువై ఉండరాదు
- లోక్‌సభ సభ్యత్వానికి కనిష్ఠ వయోపరిమితి 25 సంవత్సరాలు, రాజ్యసభ సభ్యత్వానికి 30 సంవత్సరాలు ఉండాలి.
- దేశంలో ఏదో ఒక నియోజక వర్గంలో ఓటరుగా నమోదు చేసుకుని ఉండాలి.
- పార్లమెంట్ నిర్దేశించిన ఇతర అర్హతలు ఉండాలి.
- రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థి ఏ రాష్ట్రం నుంచి పోటీ చేస్తున్నాడో ఆ రాష్ట్రంలో సాధారణ ఓటరై ఉండాలి.
- కానీ 2003లో ప్రజా ప్రాతినిధ్య చట్టం–1951ను అనుసరించి దేశంలో ఎక్కడ ఓటరుగా ఉన్నప్పటికీ అర్హుడిగా పరిగణిస్తూ చట్టం చేశారు.

### షరతులు

- అభ్యర్థి లేదా తన ప్రపోజర్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయాలి.
- అభ్యర్థి నామినేషన్ పత్రంతోపాటు సెక్యూరిటీ డిపాజిట్ (ధరావతు)గా రూ.25,000 చెల్లించాలి. నగదు అయితే రిటర్నింగ్ అధికారికి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి, నగదు కాకపోతే రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) లేదా ట్రెజరీలో చెల్లించాలి.
- ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులైతే సెక్యూరిటీ డిపాజిట్ రూ.12,500 చెల్లించాలి
- అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ స్థానాల్లో పోటీ చేసినా, ఒకే సెక్యూరిటీ డిపాజిట్ సరిపోతుంది.
- ప్రతి అభ్యర్థి తను సమర్పించే ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తులు, అప్పులు, బాండ్స్, క్రైమ్ రిపోర్ట్స్, ఫ్యామిలీ వివరాలు ఉండాలి.

### పదవీ ప్రమాణ స్వీకారం

- ఆర్టికల్ 99 ప్రకారం పార్లమెంట్ సభ్యులతో రాష్ట్రపతి లేదా అతని తరపున మరొకరు గాని ప్రమాణ స్వీకారం చేయిస్తారు.
- ప్రమాణ స్వీకారం చేయకుండా పార్లమెంట్ కార్యకలాపాల్లో పాల్గొనడం, సభా హక్కులు అనుభవించడానికి గానీ అవకాశం లేదు.

### పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలు

- భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 106 ప్రకారం పార్లమెంట్ నిర్దేశించిన విధంగా పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలు నిర్ణయిస్తారు. ఇండియాలో ప్రతి 5 స.లకు ఒకసారి శాసన సభ్యుల వేతనాలు ద్రవ్యోల్బణ ధరల సూచిక ప్రకారం పెరుగుతాయి.
- పార్లమెంట్ సభ్యుల జీతభత్యాల కోసం వేతనం, భత్యం, పెన్షన్ల చట్టం1954లో చేశారు. 2018లో చేసిన సవరణ చట్టం అయిన ఫైనాన్స్ చట్టం ప్రకారం ప్రతి 5 సం.లకు ఒకసారి పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలు, పెన్షన్‌లు పెంచాలని నిర్ణయించారు.

### లోక్‌సభ, రాజ్యసభల కాలపరిమితి

రాజ్యసభ కాలపరిమితి

- రాజ్యసభ శాశ్వతసభ ఇది లోక్‌సభ వలే రద్దు కాదు
- రాజ్యాంగంలో రాజ్యసభ కాలపరిమితికి సంబంధించి ఎటువంటి నిబంధన లేదు. కానీ ప్రజా ప్రాతినిధ్య చట్టం– 1951 ప్రకారం రాజ్యసభ కాలపరిమితి ఆరేళ్లుగా నిర్ణయించారు.
- రాజ్యసభ సభ్యులు ఆరేళ్ల కాలపరిమితికి ఎన్నికయ్యి ప్రతి రెండేళ్లకు 1/3 వంతు మంది సభ్యులు పదవీ విరమణ చేస్తారు. ఇందుకు సంబంధించిన నిబంధనలను పార్లమెంట్ రూపొందిస్తుంది. కాబట్టి రాజ్యసభకు జరిగే ఎన్నికలను ద్వివార్షిక ఎన్నికలు అంటారు.
- ఈ విధంగా సభ నిరంతరంగా కొనసాగుతుంది. కాబట్టి దీన్ని శాశ్వత సభ అని, నిరంతర సభ అని అంటారు.

### లోక్‌సభ కాలపరిమితి

- ఆర్టికల్ 85(2) ప్రకారం మొదటిసారిగా సమావేశమైన తేదీ నుంచి లోక్‌సభ కాలపరిమితి 5 సంవత్సరాలు. ఐదేళ్ల వ్యవధి పూర్తయిన వెంటనే లోక్‌సభ రద్దు అయినట్లుగా పరిగణిస్తారు. అయితే ఈ లోపు లోక్‌సభ రద్దయితే ఈ నిబంధన వర్తించదు.
- కానీ అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్న సమయంలో ప్రత్యేక శాసనాల ద్వారా లోక్‌సభ కాలపరిమితిని పొడిగించ వచ్చు.(ఒకసారికి సంవత్సరానికి మించి పొడిగించరాదు) అత్యవసర పరిస్థితి రద్దు అయిన తర్వాత 6 నెలల కంటే ఎక్కువ కాలం పొడిగించడానికి వీల్లేదు.
- 1976లో 42వ రాజ్యాంగ సవరణ జరిగినప్పుడు లోక్‌సభ కాలపరిమితిని 6 సంవత్సరాలకు పెంచారు. అయితే 1978లో జరిగిన 44వ రాజ్యాంగ సవరణ లోక్‌సభ పదవీకాలాన్నీ తిరిగి 5 సంవత్సరాలకు తగ్గించింది. అంటే దీని అర్థం లోక్‌సభ పూర్తికాలం కొనసాగి తీరాలని కాదు. పూర్తి కాలపరిమితి తేదీ లోగా ప్రధాని అభ్యర్థన మేరకు రాష్ట్రపతి ఎప్పుడైనా లోక్‌సభను రద్దు చేయవచ్చు.

### లోక్‌సభ రద్దు

- రాజ్యసభ శాశ్వత సభ కాబట్టి రద్దు చేయడం కుదరదు. లోక్‌సభ తాత్కాలిక సభ కాబట్టి ఆర్టికల్ 85(2)(బి) ప్రకారం 2 రకాలుగా రద్దు చేయవచ్చు.

1) 5 సం.ల కాలపరిమితి ముగిసిన తర్వాత సాధారణ పద్ధతిలో రద్దు చేయడం
2) ప్రధాని సలహా మేరకు 5 సం.ల కాలపరిమితికి ముందే రద్దు చేయడం.
3) లోక్‌సభ రద్దయినప్పుడు దాని పరిశీలనలో ఉన్న అన్ని రకాల బిల్లులు, తీర్మానాలు, నోటీసులు పిటిషన్‌లు రద్దవుతాయి.
5) అయితే ప్రభుత్వ హామీల కమిటీ పరిశీలనలో ఉన్న బిల్లులు, హామీలు రద్దు కావు.
6) లోక్‌సభ రద్దయినప్పుడు వివిధ బిల్లుల విషయంలో కింది పరిస్థితులు ఏర్పడవచ్చు.

### I) లోక్‌సభ రద్దుతో రద్దయ్యే బిల్లులు

ఎ) లోక్‌సభలో ప్రవేశ పెట్టబడి, పరిశీలనలో ఉన్న బిల్లులు.
బి) లోక్‌సభ ఆమోదించి, రాజ్యసభ పరిశీలనలో ఉన్న బిల్లులు.
సి) రాజ్యసభ ఆమోదించి, లోక్‌సభలో పరిశీలనలో ఉన్న బిల్లులు.
డి) రాజ్యసభలో ప్రవేశ పెట్టి ఆమోదం పొందిన బిల్లులు, లోక్‌సభకు పంపిన మార్పులను సూచిస్తూ తిరిగి రాజ్యసభకు పంపిన బిల్లులు.

### II) లోక్‌సభ రద్దుతో రద్దుకాని బిల్లులు

ఎ) ఉభయ సభలు పరిశీలించిన ఒక బిల్లును ఒక సభ ఆమోదించినప్పుడు ఆ మేరకు రాష్ట్రపతి ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేయడానికి నోటీసులు జారీ చేసిన తర్వాత లోక్‌సభ రద్దయితే ఆ బిల్లు రద్దు కాదు.
బి) రాజ్యసభ పరిశీలనలో బిల్లు ఉండి లోక్‌సభ పరిశీలన కోసం బిల్లు ఇంకా పంపనప్పుడు ఆ బిల్లులు రద్దు కావు.
సి) ఉభయ సభలు ఆమోదించి రాష్ట్రపతికి పంపగా ఆ బిల్లు రాష్ట్రపతి పరిశీలనలో ఉండగా లోక్‌సభ రద్దయితే ఆ బిల్లు రద్దు కాదు.
డి) పార్లమెంట్ ఉభయ సభలు బిల్లును ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపగా, రాష్ట్రపతి ఆ బిల్లును పునఃపరిశీలన కోసం తిప్పి పంపినపుడు ఆ బిల్లు రద్దు కాదు.

### పార్లమెంటు సభ్యుల అనర్హతలు

- భారత రాజ్యాంగంలో ఉదహరించిన విధంగా కింద పేర్కొన్న ప్రాతిపదికలపై పార్లమెంట్ సభ్యత్వం రద్దవుతుంది.
- పార్లమెంట్ సభ్యుల అనర్హతల గురించి ఆర్టికల్ 102 తెలియజేస్తుంది.
- లాభదాయక ప్రభుత్వ పదవిని చేపట్టినప్పుడు.
- మానసికంగా స్థిమితంగా లేరని న్యాయస్థానం పేర్కొన్నప్పుడు
- దివాళాకోరు అని ప్రకటించడం
- భారత పౌరసత్వం పోవడం, పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవడం లేదా విదేశాలకు విధేయుడై ఉంటానని ప్రకటించడం

### పార్లమెంట్ చట్టం ద్వారా ఇతర అనర్హతలను నిర్దేశించవచ్చు

- పార్లమెంట్ ప్రజా ప్రాతినిధ్య చట్టం –1951 ఆధారంగా కింది అనర్హతలను నిర్దేశించింది.

1) ఎన్నికల్లో నేరాలకు పాల్పడినప్పుడు
2) రెండు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు నిర్బంధంలో ఉండటం. అయితే నిరోధక నిర్బంధ చట్టాల ఆధారంగా నిర్బంధిస్తే ఇది వర్తించదు.
3) ఎన్నికల ఖర్చులకు సంబంధించిన ఖాతాలను నిర్ణీత కాల పరిమితిలోగా ఎన్నికల సంఘానికి సమర్పించడంలో విఫలమైనప్పుడు.
4) ప్రభుత్వ కాంట్రాక్ట్‌లు పొందినప్పుడు.
5) ఏదైనా కనీసం 25 శాతం ప్రభుత్వ వాటా కలిగిన ప్రభుత్వ రంగ సంస్థలో డైరెక్టర్లుగా, మేనేజింగ్ ఏజెంట్లుగా పని చేస్తున్నప్పుడు.
6) అవినీతి, రాజ్యం పట్ల అవిధేయత కారణంగా ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగించినప్పుడు.
7) సమాజంలోని వివిధ వర్గాల మధ్య విభేదాలను సృష్టించినప్పుడు.
8) సామాజిక నేరాలను ప్రోత్సహించడం, ఆ నేరాలకు పాల్పడి జైలు శిక్ష అనుభవించినప్పుడు.

- పై అనర్హతల ఆధారంగా ఎన్నికల సంఘాన్ని సంప్రదించి ఒక పార్లమెంట్ సభ్యుడిని అనర్హుడిగా ప్రకటించే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది.
- ఈ విషయంలో ఎన్నికల సంఘం అభిప్రాయాన్ని రాష్ట్రపతి తప్పనిసరిగా పాటించాలి.

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

---

నిపుణ
విద్య, ఉద్యోగ సమాచారం

### ఇండియన్ బ్యాంక్‌లో...

ఇండియన్ బ్యాంక్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 146
- పోస్టులు: స్పెషలిస్ట్ ఆఫీసర్
- విభాగాలు: చీఫ్ మేనేజర్, సీనియర్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్
- విభాగాలు: క్రెడిట్, సెక్యూరిటీ, డిజిటల్ మార్కెటింగ్, ట్రేడ్ ఫైనాన్స్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 1
- వెబ్‌సైట్: https://www.indianbank.in

### సెయిల్‌లో...

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 108
- పోస్టులు: ఎగ్జిక్యూటివ్ (సీనియర్ కన్సల్టెంట్, కన్సల్టెంట్, మెడికల్ ఆఫీసర్ తదితరాలు), నాన్ ఎగ్జిక్యూటివ్ (ఆపరేటర్ కమ్ టెక్నీషియన్, సర్వేయర్, మైనింగ్ ఫోర్‌మ్యాన్ తదితరాలు)
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 7
- వెబ్‌సైట్: https://sail.co.in

### ఎన్ఐటీలో...

మేఘాలయలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 7
- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, టెక్నీషియన్ ఇన్ కంప్యూటర్ సెంటర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 30
- వెబ్‌సైట్: https://www.nitm.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ.. విద్యాచరిత్ర
టెట్.. భారతదేశ చరిత్ర
కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# చేతన, అచేతనాలను మూల సూత్రాలుగా ఎంచుకున్న వాదాలు?

టెట్ ప్రత్యేకం
పెడగాగి

1. జ్ఞానేంద్రియ ప్రత్యక్షం, ఆత్మ ప్రకటన అనే అంశాలను తన విద్యా విధానాలుగా తెలిపిన సైకాలజిస్ట్ ఎవరు?
1) రూసో 2) అగస్టిన్
3) మాంటిస్సోరి 4) జాన్ డ్యూయి
2. స్వయం ప్రకాశం, స్వయం వివర్తన, క్రీడా విద్య, సంగీత విద్య లాంటి అంశాలను తెలిపినవారు?
1) హెర్బర్ట్ 2) ఫ్రోబెల్
3) రూసో 4) జాన్‌డ్యూయి
3. కింది వాటిలో సరికానిది?
1) పాఠ్యపథకాన్ని తెలిపిన హెర్బర్ట్ ఎడ్యుకేషన్ సైకాలజీకి పితామహుడు
2) సైకాలజీలో తొలి ప్రయోగాలు చేసిన ఊంట్ పురాతన సైకాలజీకి పితామహుడు
3) ప్రకృతిలోకి తిరిగి పోదాం అనే నినాదం ఇచ్చినది రూసో
4) టాబ్యులారసా అనే పదాన్ని పలుమార్లు వినియోగించినది జాన్‌లాక్
4. కింది వాటిలో సరికానిది?
1) స్మృతిపై తొలి ప్రయోగాలు చేసినది ఊంట్
2) వైయక్తిక భేదాలపై గాల్టన్ ఏర్పాటు చేసిన ప్రయోగశాల సైకాలజీ ల్యాబొరేటరీ
3) నర్సరీ విద్యా విధానానికి పితామహుడు హెర్బర్ట్
4) పైవన్నీ
5. బోధనలో నైతిక విలువలను సూచించినది?
1) విలియం జేమ్స్ 2) ఫ్రోబెల్
3) హెర్బర్ట్ 4) లారెన్స్ కోల్‌బర్గ్
6. కార్యకరణ వాదానికి మూల పురుషుడు?
1) విలియం జేమ్స్ 2) జాన్ డ్యూయి
3) జె.బి. వాట్సన్
4) సెయింట్ ఆగస్టిన్
7. అవధానం, ప్రత్యక్షం, ప్రజ్ఞ అనే అంశాలు ఏ వాదంలో ప్రధాన అంశాలు?
1) ప్రవర్తన వాదం
2) సంరచన ప్రవర్తన వాదం
3) కార్యకరణ వాదం
4) మనో విశ్లేషణ వాదం
8. చేతనం, అచేతనాలను మూల సూత్రాలుగా ఎంచుకున్న వాదాలు వరుసగా?
1) సంరచన, ప్రవర్తన
2) ప్రవర్తన, కార్యకరణ
3) గెస్టాల్ట్, ప్రవర్తన
4) సంరచన, మనో విశ్లేషణ
9. అన్ని రకాల ప్రవర్తనల అధ్యయనం సైకాలజీ అని తెలుపుతూ సైకాలజీని ప్రవర్తన శాస్త్రం అని పేరు మార్చినవారు?
1) విలియం జేమ్స్ 2) ఉడ్‌వర్త్
3) జె.బి.వాట్సన్ 4) ఊంట్
10. సైకాలజీ ఆత్మను, మనస్సును, చేతనత్వాన్ని అలా కోల్పోయి చివరకు తన ప్రవర్తనను మాత్రమే మిగుల్చుకుంది అని కామెంట్ చేసినవారు?
1) ఉడ్‌వర్త్ 2) వాట్సన్
3) విలియం జేమ్స్ 4) ఊంట్
11. శిశువు వయస్సు పెరిగే కొద్ది మెదడులో పరిపక్వత జరిగి వయస్సుతో పాటు సంజ్ఞానాత్మక వికాసం కూడా చెందుతుందని వివరించినవారు?
1) పియాజే 2) గిల్‌ఫర్డ్
3) కోల్‌బర్గ్ 4) థార్న్‌డైక్
12. థార్న్‌డైక్ తెలిపిన అభ్యసన సిద్ధాంతం?
1) యత్నదోష సిద్ధాంతం
2) సమరూప మూలకాల సిద్ధాంతం
3) బహుకారక సిద్ధాంతం
4) పైవన్నీ
13. థార్న్‌డైక్‌కు సంబంధించి సరికానిది?
1) బహుకారక సిద్ధాంతం తెలిపాడు
2) సంసిద్ధత సూత్రాన్ని తెలిపాడు
3) యాంత్రిక ప్రజ్ఞకు కారణం అయ్యేది మధ్య మెదడు అన్నాడు
4) పైవన్నీ సరైనవి
14. భాష ఒక సహజాత ప్రక్రియ, మానవ భాష అనేది అన్ని జీవులలాగే ప్రత్యేకమైనదని తెలిపినది?
1) వైగోట్‌స్కీ 2) చామ్‌స్కీ
3) కార్ల్‌రోజర్స్ 4) మాస్లో
15. సంసర్గ వాదాన్ని తెలిపినది?
1) విలియం జేమ్స్ 2) జాన్‌లాక్
3) అరిస్టాటిల్ 4) ప్లేటో
16. సామ్యం, వైషమ్యం, సాంతత్వం అనే వాటిని మూల సూత్రాలుగా తీసుకున్న వాదం?
1) సంరచన వాదం
2) కార్యకరణ వాదం
3) ప్రవర్తన వాదం
4) సంసర్గ వాదం
17. సంరచనాత్మక వాదులు ఏ అంశాలపై దృష్టి పెట్టారు?
1) సంవేదనలు (ఇంద్రియ జ్ఞానం)
2) ప్రతిమలు
3) అనుభూతులు 4) పైవన్నీ



18. సాంఘిక భాష, వ్యక్తిగత భాష అనే వాటిని తెలిపినది?
1) చామ్‌స్కీ 2) వైగోట్‌స్కీ
3) పియాజే 4) సీషోర్
19. 'మానవుడు ఒక సంఘ జంతువు' అని అన్నది?
1) ప్లేటో 2) సోక్రటీస్
3) అరిస్టాటిల్ 4) రూసో
20. రూసో నినాదం?
1) పాఠశాల ఒక సమాజం
2) ప్రకృతిలోకి తిరిగి వెళ్దాం
3) కెరటాలు పడి లేవటమే ఆదర్శం
4) పోరాడితే పోయేది బానిస సంకెళ్లే
21. కింది వాటిలో సరికానిది?
1) స్వేచ్ఛగా జన్మించిన మానవునికి నాగరికత సంకెళ్లు వేసింది–ప్లేటో
2) మనస్సు లక్కముద్ద లాంటిది– ప్లేటో
3) పాఠశాల చిన్న మోతాదు సమాజం– జాన్ డ్యూయి
4) నేటి నా స్థితికి నిన్నటి ఆలోచనలే కారణం– మెకైవర్
22. ఆత్మదర్పణ సిద్ధాంతాన్ని తెలిపినది?
1) అరిస్టాటిల్ 2) సోక్రటీస్
3) కార్ల్‌రోజర్స్ 4) కూలే
23. 'ఆత్మ భావన సిద్ధాంతం' తెలిపినది?
1) మాస్లో 2) కార్ల్‌రోజర్స్
3) గోల్డ్‌స్టీన్ 4) వైగోట్‌స్కీ
24. టాబులారసా అనే పదాన్ని తొలిసారిగా ఉపయోగించినది?
1) జాన్‌లాక్ 2) ప్లేటో
3) సోక్రటీస్ 4) అరిస్టాటిల్
25. మానవతావాద సిద్ధాంత కర్త?
1) అబ్రహం మాస్లో 2) కార్ల్ రోజర్స్
3) గోల్డ్‌స్టీన్ 4) పై అందరూ
26. స్మృతిపై విస్తృత ప్రయోగాలు చేసినది?
1) ఊంట్ 2) ఎబ్బింగ్ హాస్
3) విలియం జేమ్స్ 4) ఆల్‌పోర్ట్
27. 16 మూర్తిమత్వ కారకాల నికష (16PF) ను తెలిపినది?
1) ఆర్‌బీ కాటిల్ 2) మెకిన్ కాటిల్
3) ఆల్‌పోర్ట్ 4) షెల్డన్
28. మూర్తిమత్వాన్ని విలువల ఆధారంగా వర్గీకరించినవారు?
1) స్ప్రాంగర్ 2) క్రెష్మర్
3) షెల్డన్ 4) కాటిల్
29. మనో విశ్లేషణ సిద్ధాంత కర్త?
1) ఎరిక్‌సన్ 2) సల్లివాన్
3) యంగ్ 4) ఫ్రాయిడ్
30. 'ఆత్మ భావన' అనే పదాన్ని తొలిసారిగా ఉపయోగించినవారు?
1) కార్ల్ రోజర్స్ 2) మాస్లో
3) గోల్డ్‌స్టీన్ 4) ఎవరూ కాదు
31. ఉద్వేగ వికాసాన్ని వివరించినది?
1) బన్‌హమ్ 2) సోరెన్‌సన్
3) హర్లాక్ 4) క్యాథరిన్ బ్రిడ్జెస్
32. కింది వారిలో మానవతావాది?
1) మాస్లో 2) కార్ల్‌రోజర్స్
3) గోల్డ్‌స్టీన్ 4) పై అందరు
33. 'జిమ్నాషియా' పాఠశాల స్థాపకుడు?
1) అరిస్టాటిల్ 2) ప్లేటో
3) సోక్రటీస్ 4) పెస్టాలజీ
34. మనోసాంఘిక వికాసాన్ని తెలిపినవారు?
1) సిగ్మండ్ ఫ్రాయిడ్
2) కార్ల్‌యంగ్
3) ఎరిక్‌సన్ 4) అడ్లర్
35. వైయక్తిక మనో విజ్ఞాన శాస్త్రాన్ని తెలిపినవారు?
1) అడ్లర్ 2) కార్ల్ యంగ్
3) ఎరిక్‌సన్ 4) ఫ్రాయిడ్
36. మనో నిశ్చయం, జీవిత పంథా (స్టైల్ ఆఫ్ లైఫ్) అనే పదాలను తన సిద్ధాంతంలో తెలిపినవారు?
1) యంగ్ 2) అడ్లర్
3) సల్లివాన్ 4) ఎరిక్‌సన్
37. సామూహిక అచేతనం, పర్సోన, అనిమస్, అనిమ లాంటి పదాలను తెలిపినవారు?
1) సల్లివాన్ 2) మాస్లో
3) అడ్లర్ 4) కార్ల్‌యంగ్
38. కార్ల్‌యంగ్ తెలిపిన సిద్ధాంతం?
1) వైయక్తిక సైకాలజీ
2) విశ్లేషణాత్మక సైకాలజీ
3) మనో విశ్లేషణ శాస్త్రం
4) మనో సాంఘిక వికాసం
39. కింది వాటిలో క్లినికల్ సైకాలజిస్ట్ కానివారు?
1) హెర్మన్ రోషాక్ 2) కార్ల్ రోజర్స్
3) ఇవాన్ పావ్‌లోవ్
4) సిగ్మండ్ ఫ్రాయిడ్
40. అహం పద సృష్టికర్త?
1) కార్ల్‌రోజర్స్ 2) గోల్డ్‌స్టీన్
3) మాస్లో 4) మాంటిస్సోరి
41. స్వయం ప్రేరణ పద్ధతులు వివరించినవారు ఎవరు?
1) విలియం జేమ్స్ 2) ఫ్రోబెల్
3) జాన్ డ్యూయి 4) హెర్బర్ట్
42. పాఠ్య పథకంలో సోపానాలు తెలిపినది?
1) హెర్బర్ట్ 2) ఫ్రోబెల్
3) మాంటిస్సోరి 4) అరిస్టాటిల్
43. టాబ్యులారసాలనే పదాన్ని పలుమార్లు వినియోగించినవారు?
1) అరిస్టాటిల్ 2) సోక్రటీస్
3) ప్లేటో 4) జాన్‌లాక్
44. జ్ఞానేంద్రియ ప్రత్యక్షం, చొరవ, ఆత్మ ప్రకటన లాంటి అంశాలను తన విద్యా విధానాలుగా ప్రకటించిన విద్యావేత్త?
1) మాంటిస్సోరి 2) ప్లేటో
3) సోక్రటీస్ 4) హెర్బర్ట్
45. పజిల్ పేటికతో ట్రయల్, ఎర్రర్ సిద్ధాంతాన్ని తెలిపినవారు?
1) స్కిన్నర్ 2) పావ్‌లోవ్
3) బ్రూనర్ 4) ఎవరూ కాదు
46. 'ఆకృతీకరణ' అనే ప్రవర్తన అంశాన్ని స్కిన్నర్ ఏ జీవి ద్వారా వివరించాడు?
1) ఎలుక 2) పావురం
3) కుందేలు 4) లారెంజ్ పక్షి
47. ఆల్బర్ట్ అనే శిశువుపై తెల్ల ఎలుకతో ప్రయోగాలు చేసి నిబంధిత ప్రతిస్పందన సిద్ధాంతాన్ని వివరించినవారు?
1) పావ్‌లోవ్ 2) వాట్సన్
3) థార్న్‌డైక్ 4) స్కిన్నర్
48. కాంతి ఆధారిత ప్రయోగాల ద్వారా గెస్టాల్ట్ విధానాన్ని తెలిపినవారు?
1) వర్థిమర్ 2) కోఫ్కా
3) పై ఇద్దరూ 4) కోహ్లర్
49. టెనరిఫ్ దీవుల్లో చింపాంజీలపై ప్రయోగాలు చేసి అంతర్ దృష్టి సిద్ధాంతాన్ని తెలిపినవారు?
1) కోహ్లర్ 2) బందూర
3) సుల్తాన్ 4) వెర్థిమర్
50. 'పాత్ర నమూనా' అనే అంశాన్ని ప్రధానంగా ఎంచుకున్న సిద్ధాంతాన్ని వివరించినవారు?
1) బ్రూనర్ 2) బందూర
3) ఫ్రోబెల్ 4) మాంటిస్సోరి

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 2 | 3. 2 | 4. 4 |
| 5. 3 | 6. 1 | 7. 3 | 8. 4 |
| 9. 3 | 10. 1 | 11. 1 | 12. 1 |
| 13. 4 | 14. 2 | 15. 2 | 16. 4 |
| 17. 4 | 18. 2 | 19. 3 | 20. 1 |
| 21. 1 | 22. 4 | 23. 2 | 24. 4 |
| 25. 1 | 26. 2 | 27. 1 | 28. 1 |
| 29. 4 | 30. 3 | 31. 4 | 32. 4 |
| 33. 2 | 34. 3 | 35. 1 | 36. 2 |
| 37. 4 | 38. 2 | 39. 3 | 40. 2 |
| 41. 3 | 42. 1 | 43. 4 | 44. 1 |
| 45. 4 | 46. 2 | 47. 2 | 48. 3 |
| 49. 1 | 50. 2 | | |

పంతులు మధుబాబు
సీనియర్ సైకాలజీ ఫ్యాకల్టీ,
రామయ్య కాంపిటీటివ్ కోచింగ్ సెంటర్,
హైదరాబాద్



### డైలీ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు

1. తెలుగు సాహిత్య అకాడమీ స్థాపనకు ఏ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) మధ్యప్రదేశ్ 4) ఆంధ్రప్రదేశ్
జవాబు: 1
2. కింది వాటిలో IQAirకు సంబంధించి సరైనవి?
1) ఇది స్విట్జర్లాండ్‌కు చెందిన టెక్నాలజీ కంపెనీ
2) ప్రపంచ వాయు నాణ్యత నివేదిక–2023ను విడుదల చేసింది
3) ఈ నివేదికలో మొదటి 10 స్థానాల్లో బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఇండియా, తజికిస్థాన్, బుర్కినోఫాసో, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఈజిప్ట్, కాంగో ఉన్నాయి
4) పైవన్నీ సరైనవే జవాబు: 4
3. దేశంలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న బుల్లెట్ ట్రైన్ సర్వీస్ ఏ సంవత్సరం నాటికి అందుబాటులోకి వస్తుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు?
1) 2025 2) 2026
3) 2030 4) 2040
జవాబు: 2

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ సౌజన్యంతో...